“

అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : “నిశ్చయంగా రసూలల్లాహ్ సల్లల్లాహు
అలైహి వసల్లం)ఇలా పలికినారు: “ఒకవేళ మీలో ఎవరి పాత్ర నుండి అయినా కుక్క త్రాగితే, ఆ పాత్రను ఏడుసార్లు కడగండి.” సహీహ్ ముస్లిం గ్రంథములో ఉన్న హదీసులో “వాటిలో
మొదటిసారి మట్టితో కడగండి” అని నమోదు చేయబడి ఉన్నది.
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఒకవేళ ఏదైనా పాత్రలో కుక్క నాలుక పెడితే (ఆ పాత్రను నాకినా, లేక ఆ పాత్ర నుండి తిన్నా) ఆ పాత్రను ఏడు సార్లు కడగాలి అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించినారు. అందులో మొదటిసారి మట్టితో తోమాలని తరువాత ఆరుసార్లు నీటితో కడగాలని ఆదేశించినారు. తద్వారా ఆ పాత్ర దాని అశుద్ధత నుండి మరియు దాని హాని నుండి పూర్తిగా పరిశుభ్రమవుతుంది.

http://www.sunnah.global/hadeeth/te/show/3143